# రెప్పలు లేని రాత్రి



మానవజాతికి దేవుడు ప్రసాదించిన ఓ గొప్పవరం 'అబద్ధం' ది విల్ ఫుల్ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ట్రూత్!!

** ** **

తరుణ్ - ఆ వేళ ఆఫీస్ నుంచి తన గదికి వచ్చేసరికి ఏడైంది టైము. జోరున వాన కురుస్తోందప్పుడు. స్నానం చేసి, తెల్లటి పైజమా మీద గోధుమ రంగు లాల్చీ వేసుకుని, గది కిటికీ లోంచి వర్షాన్ని చూస్తూ కూర్చున్నాడు. రివ్వున వీచే చల్ల గాలులకి, కిటికీ రెక్కలు మెల్లగా కదుల్తు న్నాయి. హైదరాబాద్‌లో వుంటున్న భార్య చుట్టూ తిరుగుతున్నాయతని ఆలోచనలు. దివ్యకు అలా వర్షం కురిసే చల్లటి సాయం త్రాలంటే ఎంతో ఇష్టం! అలాంటప్పుడు నేతిలో వేయించిన వేడి వేడి జీడిపప్పు తింటూ, ఊసులాడుకోవడమంటే ఆమెకు మరీ ఇష్టం. ఇద్దర్లో ఎవరు ఇనిషి యేట్ చేస్తారో తెలీదు కానీ ఆ ఊసులాట క్రమక్రమంగా ఎక్కడికి దారి తీస్తుందో ఎలాంటి 'వయొలెంట్ క్లైమాక్స్'లలో సుఖాంతమవుతుందో ఊహకి తట్టేసరికి తరుణ్ ఒంట్లో విద్యుత్ పాకినట్లయింది.

సంసారంలో భార్యా భర్తలిద్దరూ ఉద్యో గస్తులై వుంటే... ఆర్థికంగా ఆ కుటుంబం మెరుగ్గా వుండడం నిజమే అయినా... వ్యక్తిగత జీవితం ఎంతగా ఎఫెక్ట్ అవుతుందో... ఎన్నెన్ని మధుర క్షణాలు మిస్ కావల్సివుంటుం దో ఇలాంటప్పుడు అత నికి మరీ స్పష్టంగా తెలిసొస్తుంటుంది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌లో ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీర్‌గా పని చేస్తోందతని భార్య. హైదరాబాద్ నుంచి బదిలీ అయ్యే అవకాశాలు ఆమెకస్సలు లేవు. వెళ్తే తనే అక్కడకు వెళ్ళాలి. అది జరగాలంటే అధమం మరో ఏడాది కావాలి. అప్పటి వరకూ ఈ 'అవస్థ' తప్పదు.

అతని ఆలోచనల్ని చెదరగొడ్తూ... ఆకాశం పెద్దగా ఉరిమిందొకసారి. గాలి ఇప్పుడు బాగా ఉధృతంగా వీస్తోంది. తలు పులూ కిటికీలూ మూసేశాడు. అయినా గాలి చేసే హోరు కిటికీ రెక్కల సందు ల్లోంచి వినిపిస్తోంది. టైం తొమ్మిది కావ స్తుంది. ఆకలి వేస్తున్నా, అంత వర్షంలో బయట హోటల్ కెళ్ళి తినిరావడానికి మనస్కరించలేదు. మంచం మీద వాలి మళ్ళీ దివ్య గురించిన ఆలోచనల్లో మునిగి పోయాడు. అరమూతలుపడ్డ ఆకనురెప్పల మాటున దివ్య రూపం! 'దివ్యరూపం'!! ఆకాశం చిట్లి పోయేలా మళ్ళీ ఎక్కడో పెద్దగా ఉరుము! ఉలిక్కి పడి కళ్ళు విప్పితే గదిలో చీకటి! కరెంటు పోయుం టుంది. లేచి, కిటికీ రెక్క కొద్దిగా తెరిచి బయటకు చూశాడు. కనుచూపు మేర అంతా చీకటి! ఊరంతా పోయినట్లుంది కరెంట్. కొవ్వొత్తి వెలిగించుకుందామని చూస్తే అగ్గిపెట్టె లేదు. ఇంటి ఓనర్ని అడిగి తేవాలని కింది పోర్షన్ కెళ్ళాడు. వాళ్ళింట్లోనూ చీకటే.

"ఎవరూ?" లోపల్నుండి, ఓనరు భార్య అడిగింది గుమ్మం దగ్గరే నిలబడ్డ ఆకారాన్ని చూసి.

"నేనే! కొంచెం అగ్గిపెట్టె ఇవ్వండి. క్యాండిల్ వెలిగించుకుని ఇస్తాను"

"తరుణా... నేనూ దాని కోసమే వెదుకుతున్నాను. కన్పించి చావడం లేదు. రండి" ఆమె పేరు గాయత్రి. కొంచెం హెజిటేట్ చేస్తూనే లోపలికెళ్ళి సోఫాలో కూర్చున్నాక గ్రహించాడు - ఇంట్లో ఆమె ఒక్కతే వుందన్న సంగతి! కొద్ది నిమిషాల వరకూ ఆహ్లాదకరంగా వున్న వాతావ రణం, సైక్లోనిక్‌గా మారి ఇప్పుడు బీభత్సంగా వుంది. ఒక్కసారిగా పెనుగాలి, ఓ బలమైన కెరటంలా వీచేసరికి, తలుపులు పెద్దగా చప్పుడు చేస్తూ భళ్ళున మూసుకు పోయాయి.

"నాకు భయంగా వుందండీ. ఆయ నింకా ఆఫీస్ నుంచి రాలేదు" అంది గాయత్రి అప్పుడు. తరుణ్ లేచి, తనూ అగ్గిపెట్టె కోసం వెదికే ప్రయత్నం చేస్తూ 'కిచెన్‌లో కనిపించలేదా? అనడిగాడు. లేదందామె. ఆ చీకట్లో తరుణ్ చేతులకి మెత్తగా ఏదో తగిలింది. అది- ఆమె చీరకూ జాకెట్‌కూ మధ్య ఎబ్డోమిన్ మెత్తదనం అని గ్రహించడానికి క్షణకాలం పట్టింది. సరిగ్గా... అప్పుడే రేగింది అతని మనసుపొరల్లో ఏదో 'ప్రకంపన' 'సారీ!'అంటూ చేయి తీశాడు. ఆ చీకట్లో కూడా ఆమె శరీరంలోని 'కర్వ్స్' అస్ప ష్టంగా కనిపిస్తున్నాయతనికి. గాయత్రికి ముప్పై, ఐదేళ్ళ వయస్సుంటుందేమో. అయినా అంత వయసున్నట్లనిపించదు. తీర్చిదిద్దిన శిల్పంలా వుంటుంది ఆమె ఫిజిక్! ముఖంలోకంటే, ఆమె శరీర సౌష్ట వంలో వుంది... అసలైన అందం! ఆమెనతడు రోజూ చూస్తూనే వున్నా ఏనాడూ కలగని ఎరోటిక్ ఆలోచనలు... ఆ క్షణాన మొదలయ్యాయి. ఆ వాతావరణం, చలి, చీకటి, ఆ సాన్నిహిత్యం... ఇవన్నీ అతన్ని ఉద్రేక పరుస్తున్నాయి బాగా. ఉన్నట్టుండి, చెవులు చిల్లులు పడేలా పెద్దగా ఉరిమింది ఆకాశం భయంతో ఉలిక్కిపడి, ఒక్క అడుగు వెనక్కు వేసింది గాయత్రి. సరిగ్గా అక్కడే తరుణ్ వుండ డంతో, ఆమె వెనుకభాగం పూర్తిగా అతనికి తగిలింది మెత్తగా. పూలగుత్తిలా!! ఆమె వొంటి నుంచి ఏదో పరిమళం, ఓ ఋతు పవనంలా... అతని గుండెల్ని చుట్టుకుంది. అతని శరీరంలోని రక్తమంతా ఉరక లెత్తుతూ... ఎక్కడికో పరిగెడుతున్న భావన! అంతే! వివశత్వపు సుడిగుండాలు అతన్ని తమలోకి లాగేసుకున్నాయో... చటుక్కున ఆమెని తనవైపుకి తిప్పుకుని చేతుల్ని నడుం చుట్టూ పెనవేసి, వెచ్చటి తన పెదవుల్ని... ఆమె నోటి అంచుల్లో అంటించేశాడు. ఆ పరిణామాన్ని ఏ మాత్రం ఊహించని గాయత్రి షాక్ నుంచి తేరుకునేలోపే, అతని పెదాలు - చేయి తిరిగిన చిత్రకారుడు కాన్వాస్ మీద ఓ అద్భుత చిత్రాన్ని గీస్తూ కుంచెని కదిపినట్టుగా ఆమె చెక్కిలి గుంటల్లో షికార్లు చేసేశాయి. చేతి వేళ్ళు - ఆమె నడుం మీది సన్నని మడత మీద "ఇగ్ని షన్ కీ" తిప్పేశాయి! ఆ 'స్పర్శల హిప్నటిజా'నికి ఆమె శరీరం ఎంతగా 'ఈల్డ్' ఐపోయిందంటే- "ఏమిటిది. ప్లీజ్ వదలండి, అని అంటున్నా ఆమె మాటల్లో తిరస్కారభావం చాలా బలహీనంగా మాత్రమే ధ్వనిస్తోంది!!

"వొద్దు ప్లీజ్"

ఆమె ప్రతిఘటనలో 'తీవ్రత' లేక పోవడంతో అతని ఆవేశం కట్టలు తెంచు కున్న వరద వెల్లువైంది.

హుక్స్ తొలిగించుకున్న బ్లవుజు భుజాల మీదుగా జారి మోచేతి దగ్గర మెలిక పడింది. అతని చేతివేళ్ళు "క్రాఫ్ట్స్ మాన్ షిప్"కి చిరకుచ్చెళ్ళు పాదాభివం దనం' చేశాయి. ఆమె దేహంలోని "ఎరో జీనస్ జోన్స్"లో అతని పెదాలు సృష్టించే తుఫాన్ హోరవడికి "వొద్దు"లు




ఎగిరి పోయాయి. ఏదో కావాలన్న తపన ఆమె లోనూ అస్పష్టంగా కదులుతోంది. ఆమె చేతులు, ఆమెకే తెలియకుండా... అతని వీపు మీద అల్లుకు పోతుంటే... అలాగే నేలమీద వాల్చాడామెను. మొజాయిక్ ఫ్లోర్ వాళ్ళిద్దరికీ స్వాగతం పలికింది. సరిగ్గా పదిహేను నిమిషాల తరువాత తెలిసింది వాళ్ళకు- 'జరగరాని దారుణం' జరిగి పోయిందన్న చేదు(?) వాస్తవం!

21-9-89
రాత్రి 9-30
డియర్ దివ్యా,

మొన్నరాత్రి ఊహించని సంఘటన నొకటి జరిగిందిక్కడ. ఆ వేళ సాయంత్రం ఆఫీస్‌నుంచి ఇంటికి రాగానే రూమ్ కొచ్చి పడుకున్నా. పెద్దగా వర్షం కురు స్తోందప్పుడు. విపరీతమైన గాలి. టైము తొమ్మిది కావస్తున్నప్పుడు - కరెంట్ పోయింది. కొవ్వొత్తి వెలిగించుదామని చూస్తే అగ్గిపెట్టె లేదు. ఇంటి వోనర్స్ నడిగి తేవాలని వెళ్ళాను. కానీ, వాళ్ళ ఇంటిలోనూ చీకటే! ఆమె (వోనరు భార్య) ఒక్కతే ఉందప్పుడు ఇంట్లో. ఆమె కూడా అగ్గిపెట్టె కనపడక వెదుకులాడుతోంది. ఆ చీకట్లో అలా వెతుకుతు న్నట్టుగా నటిస్తూ నన్ను పట్టుకుని కౌగి లించుకుంది. ఉలిక్కిపడ్డాను. ఆమె ఉద్దేశం అర్థమై,విదిలించుకుంటుంటే "ఆయిన ఈ రాత్రికి రారు. కేంప్ కెళ్ళారు. తలుపేసెయ్యండి" అంటూ ఇంకా పెన వేసుకుపోయింది. మన పెళ్ళినాటి రాత్రి నువ్వు నాతో చేయించుకున్న ప్రమాణం గుర్తొచ్చింది. 'ఏ అమ్మాయితోనూ, ఎలాంటి పరిస్థితుల్లోనూ ఇల్లిసిట్ సెక్సువల్ కాంటాక్ట్స్ పెట్టుకోను' అని నీ మీద ఒట్టు పెట్టుకోకుంటే... ఆమె ప్రొవొకేషన్‌కి లొంగి పోయేవాడినేనేమో!! అసలు స్త్రీ జాతిలో అంత దిగజారుడు తనం వుంటుందని నేనేనాడూ ఊహించ లేదు. అతి పవిత్రమైన వివాహ బంధానికి మచ్చ తెస్తూ, తాళికట్టిన భర్తని ఓ "కక్- వోల్డ్"గా మార్చే ఈ ఇన్- ఫిడిలిటీల కాలుష్యంతో స్త్రీ జాతి "పవిత్రత" పతనమై పోతుందా అన్న ఆలోచనలతో మనసులో బాధగా అనిపించిందారోజంతా!

నేనింక ఈ రూమ్‌లో వుండాలనుకో వడం లేదు. త్వరలో మరో చోట వేరే గదేదైనా చూసుకుని వెళ్ళి పోతాను.

నీ
తరుణ్

భార్యకు వ్రాసిన ఉత్తరాన్ని మళ్ళీ ఒక సారి చదివాడు తరుణ్. అంతవరకూ మనసు పొరల్లో ఎక్కడో లీలగా కదులు తున్న గిల్టీ ఫీలింగ్ పూర్తిగా మాయమై పోయింద తన్లో!!

** ** **

దాదాపు సరిగ్గా అదే సమయానికి బెడ్రూమ్‌లో కసిగా తనను కౌగిలించు కుంటున్న భర్త చేతుల్లో ఇమిడి పోతూ గాయత్రి చెప్పింది "ఏవండీ... మనపై గదిలో అద్దెకుంటున్న అబ్బాయ్ తరుణ్ లేడూ... మొన్నరాత్రి మీర్లేకుండా చూసి అగ్గిపెట్టె వుందా అంటూ చొరవగా ఇంట్లోకొచ్చేసి నాతో అసభ్యంగా ప్రవర్తిం చబోయాడు. ఛెళ్ళున చెంప్రలెండూ వాయించి, గట్టిగా బుద్ధి చెప్పాను. గది ఖాళీ చేయించెయ్యండి"

ఆ మాటలు విన్న ఏ భర్తైనా ఎలా రియాక్టవుతాడో అలాగే రియాక్టయ్యాడు గాయత్రి భర్తకూడా!! భర్తకు ద్రోహం చేశానన్న అపరాధ భావం, ఆ తరువాత ఆమెను వేధించలేదు!!

** ** **

మానవ జీవితాలకు ఆ దేవుడిచ్చిన ఓ గొప్ప వరం. 'అబద్ధం'!! ది విల్ ఫుల్ సప్రెషన్ ఆఫ్ ట్రూత్!!

# కాలక్షేపం

'హా ల్లో!

"హల్లో! ఎవరు కావాలండి మీకు."

"అది 63531 నంబరేనాండి. నేను ఆది శేషయ్యను."

"అవునండి. మీకు ఎవరు కావాలి?"

"శంకరంగారు కావాలండి."

"శంకరంగారు మా నాన్నగారండి. ఊరెళ్ళారండి."

"అయ్యయ్యో నాకు చెప్పనేలేదే!"

"మాకూ చెప్పలేదండి. కోపగించి చెప్పకుండా వెళ్ళిపోయారు."

"అడిగానని అనుకోకునాయనా! ఎందుకు వెళ్ళి పోయారు?"

"ఇంట్లో ఆయనకు తోచక ఏదో గొడవ చేస్తుంటారండి."

"తోచక అని ఏనే అంటున్నావు కదా! ఆయనా, నేను రిటైర్ అయినవాళ్ళం. పైగా ఏవో జబ్బులున్న వాళ్ళం."




"అది నిజమేననుకోండి. అది మా తప్పు కాదు కదా! నేను, నా భార్య ఉద్యోగాలకు వెళ్ళిపోతాం. చాలీ చాలని జీతాలు. పిల్లలను చూసుకోవాలి, పెళ్ళయిన చెల్లెళ్ళ పురిటి ఖర్చులో, పండగ ఖర్చులో భరించు కోవాలి. ఇవన్నీ ఆయన ఆలోచించాలి కదండి."

"రిటైర్ అయి మీకు భారంగా వున్న ఆయన ఏం ఆలోచిస్తారు?"

"ఏం ఆలోచించక రోజూ ఏమీ తోచదు అంటూ ఏవేవో తెలియని నంబర్లకు ఫోన్లు చేసి ఉత్తుత్తి కబుర్లు మాట్లాడి..."

"దాని వలన ఆయనకూ కాలక్షేపం, ఇటు నాలాంటి వాళ్ళకూ కాలక్షేపం అవుతుందిగాని, నష్టం కాదుగా."

"ఎందుకు నష్టం కాదండి. ఈ రోజుల్లో అన్ని ధరలతోపాటు టెలిఫోన్ ధరలూ పెరిగాయిగా. ఆయన చేసే కాలక్షేపానికి, నాకు నెలకు అయ్యే బిల్లు అయిదు వందలు."

"నిజంగా!"

"నిజంగానండి. ఆ అయిదు వందలు సంపాదించి అప్పుడు ఫోన్ చేయమన్నాను. కోపం వచ్చి వెళ్ళి పోయారు."

ఆ తరువాత ఆదిశేషయ్య టెలిఫోన్ ఖర్చులకు మెల్లగా ట్యూషన్లు మొదలుపెట్టాడు. ఇప్పుడాయనకు ఫోన్ చేయుడానికి తీరికా లేదు, అనారోగ్యమూ లేదు.

—'రాధిక'

